నేటి దినపత్రిక
18వ
# సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
గురువారం,6 మార్చి 2025 | 8 పేజీలు


## కూటమి విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

### – మంత్రి కొలుసు పార్థసారధి



**అమరావతి/ఏలూరు,మేజర్‌న్యూస్ :** శాసన మండలి ఎన్నికలలో కూటమి అభ్యర్థులకు ఘనవిజయం లభించటం పట్ల రాష్ట్ర సమాచారపౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు. పార్థసారధి హర్షం వ్యక్తం చేశారు. సాధారణ ఎన్నికల కంటే ఈ ఎన్నికలలో అత్యధిక మెజారిటీ కూటమి అభ్యర్థులకు లభించిందని ,ఇది కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం,అభివృద్ధికీ నిదర్శనం అనిమంత్రి బుధవారం ఒకప్రకటనలో పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రా అభివృద్ధికీ, పేదలసంక్షేమానికి, పారిశ్రామిక అభివృద్ధి, పోలవరంతో పాటు

- తరువాయి 2లో..

## ఘనంగా మహిళా దినోత్సవం నిర్వహిద్దాం

### – అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి





**ఏలూరు,మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో మహిళా దినోత్సవ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన ఏలూరు సర్.సిఆర్ రెడ్డి డిగ్రీకళాశాల ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. జిల్లా మహిళా శిశుసంక్షేమశాఖ ఆద్వర్యాన వివిధ శాఖల సమన్వయంతో ఇందుకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. వివిధ శాఖల ఆద్వర్యంలో సుమారు 25 స్టాల్స్ ను ఏర్పాటు చేయాలన్నారు. చేనేత వస్త్రాలు, హస్తకళలకు సంబంధించిన స్టాల్స్ ను కూడా ఏర్పాటు చేయాలన్నారు. మహిళల్లో చైతన్యం కలిగించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. దీనికి సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు.మహిళాదినోత్సవం సందర్భంగా మూడు రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇందులో భాగంగా 2కె మారథన్, సైకిల్ ర్యాలీ వంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మహిళలకు హెల్త్ చెకప్ శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా క్యాన్సర్ స్క్రీనింగ్ కు సంబంధించిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు .న్యూట్రిషన్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలన్నారు.వివిధ రంగాల్లో సత్తాచాటుతున్న మహిళలను సన్మానించాలన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్‌తో పాటు మొక్కలు పెంచేందుకు అనువుగావున్న అన్ని కార్యాలయాల్లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలన్నారు.మహిళా దినోత్సవ కార్యక్రమంలో మహిళలతోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులందరూ తప్పక హాజరు కావాలని సూచించారు. సమావేశంలో జిల్లారెవిన్యూఅధికారి వి.విశ్వేశ్వర రావు, డిఆర్డిఏ పిడి ఆర్.విజయరాజు,జెడ్పి సిఇఓ కె.సుబ్బారావు, ఐసిడిఎస్ పిడి పి.శారద,

- తరువాయి 2లో..



## ప్రజలు ఉడికించిన చికెన్,గుడ్లు నిర్భయంగా తినవచ్చు

### – అవగాహన కోసమే చికెన్ అండ్ ఎగ్ మేళా
### – జిల్లా కలెక్టర్ నాగరాణి,ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ



**తణుకు,మేజర్‌న్యూస్ :** తణుకు బైపాస్ రోడ్డులో నేక్ కళ్యాణ మండపంలో జిల్లా పశుసవర్ధక శాఖ, పశ్చిమగోదావరి జిల్లా పౌల్ట్రీ ఫెడరేషన్, నెక్,కోళ్ళ రైతుల సంక్షేమసంఘం సంయుక్తంగా బుధవారం నిర్వహించిన చికెన్ అండ్ ఎగ్ మేళా కార్యక్రమానికి జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, స్థానిక శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. చికెన్, గ్రుడ్డులతో చేసిన ఆహార పదార్థాలను జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ స్వయంగా వడ్డించి, చికెన్ ఎగ్ మేళాను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లా అంతటా ప్రజలు ఏ విధమైన

- తరువాయి 2లో..



## నూతన ఎమ్మెల్సీలకు జనసేన అభినందనలు

**అమరావతి/తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** విజయం సాధించిన ఎమ్మెల్సీ అభ్యర్థులతో జనసేన ఎమ్మెల్యేల అభినందన సభ జరిగింది. సమావేశానికి పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన బుధవారం సమావేశం జరిగింది.ఈసమావేశానికి ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరంతో పాటు ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజా తదితరులు హాజరయ్యారు. అసెంబ్లీ ప్రాంగణంలోని జనసేన కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్‌తో పాటు ప్రభుత్వ విప్,నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్. జనసేన శాసనసభ్యులు లోకం

- తరువాయి 2లో..

## జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### – ఏలూరు పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త అప్పలనాయుడు



**నూజివీడు,మేజర్ న్యూస్ :** జన చైతన్యమే జనసేన ఆశయమనీ, దగాపడ్డ పేదల పక్షాన నిలిచి, వారి సమస్యలపై సాగించిన పోరుకు ఫలితంగానే జనసేన పార్టీకి అపూర్వ ఆదరణ లభిస్తుందని ఏలూరు పార్లమెంటు నియోజకవర్గాల సమన్వయకర్త రెడ్డి అప్పలనాయుడు పేర్కొన్నారు. బుధవారం నూజివీడు నియోజకవర్గ జనసేన కార్యాలయంలో నూజివీడు పిఓసి వర్మఫణిబాబు ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు..ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రెడ్డి అప్పలనాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఠాపురంలో ఈ నెల 14వ తేదీన నిర్వహించే జనసేన పార్టీ ఆవిర్భావ సభ ప్రతి ఒక్కరికి పండుగ రోజనీ, ఈ సభను విజయవంతం చేయడానికి ప్రతి జన సైనికుడు, వీర మహిళలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జనసేన పార్టీ ఆవిర్భావమే ఒక ప్రభంజనం అని, జనసేన ప్రయాణం ఒకప్రేరణ అనిరెడ్డి అప్పలనాయుడు అభివర్ణించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా కదిలే లక్షలాదిమంది సైన్యం జనసేన పార్టీ సొంతమని ఆయన వెల్లడించారు. పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేసి మరోసారి పార్టీ శక్తిని దేశానికి చాటుదామని ఆయన పిలుప2నిచ్చారు.

ఈ కార్యక్రమంలో జనసేన సెంట్రల్ ఆంధ్ర కమిటీ మెంబర్ పాశం నాగబాబు, జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ మెంబర్ ఉమా మహేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు మహేష్, నాగేంద్ర, అశోక్,రమేష్ టౌన్ ప్రెసిడెంట్ తోట వెంకట్రావు, నాయకులు బొబ్బిలి శ్రీకాంత్, చక్రి ఎస్సీ సెల్ నాయకులు సువర్ణబాబు,విజయ్ ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ ఇమ్రాన్,వీరమహిళలు ఉమామహేశ్వరి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సమాఖ్య జిల్లా కార్యాలయానికి స్థలం కేటాయించాలి


**– సీపీఐ జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య,కారం దారయ్య వినతి**



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** గత 35 ఏళ్లుగా ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనుల సమస్యలపై ఏపీ గిరిజన సమైక్య సమితి పోరాటాలు చేస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అన్నారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యాలయం నిర్మాణానికి బుట్టాయిగూడెంలో స్థలం కేటాయించాలని కోరుతూ గిరిజన సమాఖ్య జిల్లా సమితి కార్యదర్శి కారం దారయ్య ఆధ్వర్యంలో తహసిల్దార్ చలపతిరావుకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఉన్న సమస్యలపై బుట్టాయిగూడెం కేంద్రంగా గిరిజన సమాఖ్య అనేక కార్యకలాపాలు నిర్వహిస్తుందని, వారి సమస్యల పరిష్కారానికి బహిరంగ సమావేశాలు నిర్వహించడం కష్టమవుతుందని ఆయన తెలిపారు.గిరిజనులతో మమేకమై వారి సమస్యల కోసం హక్కుల కోసం పోరాటం చేయడానికి ప్రభుత్వ అధికారులు సహకరించి స్థలాన్ని కేటాయించాలని ఆయన కోరారు. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనుల ప్రత్యేక చట్టాలను పటిష్టంగా అమలు చేసి గిరిజనుల అభివృద్ధికి సహకరించాలని ఆయన అన్నారు. విద్య వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి గిరిజనుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లాలంటే సరైన రోడ్డు మార్గం లేక ఏజెన్సీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి నాణ్యతతో కూడిన రోడ్లను నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఏజెన్సీలోని వందల ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురై, అన్యాక్రాంతం అవుతుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బుట్టాయిగూడెం సీపీఐ కార్యాలయ కన్వీనర్ చోడెం దుర్గ,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి శివకుమార్,ఎమ్ క్రాంతి,కురసం సూర్య చంద్రరావు, మడకం దుర్గారావు, తెల్లం మునేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు జర్మనీలో కొనసాగుతున్న పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ పర్యటన

**– ఏపీ పర్యాటక రంగంలో ఉన్న పెట్టుబడి అవకాశాలపై వివరణ – మంత్రి కందుల దుర్గేష్ వివరణపై వెల్లువెత్తిన ప్రశంసలు**





**అమరావతి, మేజర్‌న్యూస్ :** పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ జర్మనీ పర్యటన రెండవరోజు కొనసాగింది. పలువురు పెట్టుబడిదారులతో మంత్రి ప్రత్యేకంగా భేటీ అయి ఏపీ పర్యాటకాభివృద్ధి అవకాశాలు, వనరులు గురించి వివరించారు.ఏపీ పర్యాటక రంగంలో ఉన్నపెట్టుబడి అవకాశాలపై వరల్డ్ మీడియా ప్రతినిధులకు వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీబీ బెర్లిన్ –2025 సదస్సుకు హాజరుకావడం సంతోషంగా ఉందన్నారు. అంతర్జాతీయ పర్యాటక పెట్టుబడులకు గమ్యస్థానంగా ఏపీని తీర్చిదిద్దేందుకు బెర్లిన్ సదస్సు ఉపకరిస్తుందని భావిస్తున్నామన్నారు. దక్షిణ భారతదేశ పర్యాటకానికి ఏపీ ముఖద్వారమని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఏపీలో దాదాపు 1000 కి.మీల సుదీర్ఘ విశాల సముద్రతీరం, అందమైన బీచ్‌లు, ఎత్తైన హిల్ ప్రదేశాలు, ప్రకృతి రమణీయ ప్రాంతాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు ఉన్నాయని, సాహస పర్యాటకం, చారిత్రక వారసత్వ సంపద,సుందరమైన తీరప్రాంత సమ్మేళనంతో కూడిన ఏపీని యూరోపియన్,ప్రపంచ పర్యాటకులు చూడాల్సిన ప్రాంతం అని మంత్రి దుర్గేష్ వివరించారు.ఏపీలో ప్రపంచ ప్రఖ్యాత తిరుమల వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఉందని, అత్యధిక పర్యాటకులు సందర్శించిన ప్రదేశంగా నిలిచిందని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఏపీలో అమరావతి, నాగార్జున కొండ లాంటి బుద్ధిజానికి ప్రతీకగా నిలిచిన అనేక ప్రదేశాలున్నాయని పేర్కొన్నారు. ప్రపంచ పర్యాటకుల గమ్యస్థానంగా ఏపీని తీర్చిదిద్దేందుకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు కృషి చేస్తున్నారన్నారు. అంతర్జాతీయ మౌలిక వసతుల కల్పన, సుస్థిర వృద్ధిరేటు, యువతకుఉపాధికల్పన,స్థానిక భాగస్వామ్యంతో పర్యాటకం అభివృద్ధి, అంతర్జాతీయ పెట్టుబడులపై దృష్టి సారించామని మంత్రి దుర్గేష్ తెలిపారు.ఏపీలో రుషికొండ, రామకృష్ణ, మైపాడు, సూర్యలంక తదితర అందమైన బీచ్ లున్నాయని, లగ్జరీ రిసార్ట్స్, వెల్ నెస్ కేంద్రాలు, సాహస, ఎకో పర్యాటక అభివృద్ధికి ఏపీలో అద్భుతమైన వనరులున్నాయన్నారు.గ్రామీణపర్యాటకాభివృద్ధిపైప్రత్యేక దృష్టిసారించామని మంత్రి దుర్గేష్ తెలిపారు.

గిరిజనుల జీవన విధానానికి కళ్లకు కట్టినట్లు చూపించే అరకు వ్యాలీ ప్రధాన పర్యాటక కేంద్రంగా ఉందన్నా రు. పర్యాటకులను అమితంగా ఆకర్షించే ఎత్తైన కొండ ప్రాంతాలున్న అరకులో ప్రత్యక్షంగా గిరిజనులతో పర్యాటకులు సంభాషించేందుకు అవకాశముందన్నారు.వ్యర్థ ఘన పదార్థాలనిర్వహణకుప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి తద్వారా పర్యాటక ప్రాంతాల్లో పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నామని మంత్రి దుర్గేష్ తెలిపారు.ఏపీ పర్యాటక రంగ అవకాశాలపై మంత్రి కందుల దుర్గేష్ వివరణపై ప్రశంసలు వెల్లువెత్తాయి.

# జిల్లా కలెక్టర్,జేసి,జిల్లా ఎస్పికి అభినందనలు తెలిపిన ఎన్‌జిఓలు





ఏలూరు,మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి,జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి జిల్లా ఎస్పి కొల్లి ప్రతాప్ శివ కిషోర్ ని కలిసి ఇటీవల ఉభయగోదావరి జిల్లాల్లో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా,ప్రశాంతంగా జరిపించి నందుకు అభినందనలు తెలిపిన ఏపీ ఎన్జీవోస్ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్, కార్యదర్శి నెరుసు రామారావు. అదే విధంగా ఈ నెల 8వ తేదీన జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొనవల్సినదిగా ఆహ్వానం పలికారు. మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం ఏలూరు ఇరిగేషన్ డివిజన్ కాంపౌండ్‌లో మహిళా ఉద్యోగినులకు నిర్వహించే ఆటల, పాటల.. ఇతర పోటీల్లో పాల్గొనే వారికి పర్మిషన్ పెట్టుకొని రావడానికి ఉత్తర్వులు ఇవ్వాలని కలెక్టర్ ని కోరారు. అందుకు వెంటనే కలెక్టర్ వెట్రిసెల్వి డిఆర్ఓ కు అందరి హెచ్ఓడిలకు ఆదేశాలు ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవోస్ అసోసియేషన్ ఏలూరు సిటీ అధ్యక్షుడు జి.శ్రీధర్ రాజు,పి. శ్రీనివాస్, జయరాజు, మహిళా విభాగం చైర్పర్సన్ కె.నాగమణి, సునీత,సత్య భారతి,కృష్ణ వేణి, భారతి,తదితరులు పాల్గొన్నారు.

## కూటమి విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

మొదటిపేజి తరువాయి

గత ప్రభుత్వం హయాంలో నిలిచిపోయిన వివిధ పథకాలు అమలు జరుగుతుందడంతో ప్రజలు ఈప్రభుత్వం పట్ల సానుకూల దృక్పధంతో ఉన్నారని మంత్రి వివరించారు.ఈ ఎన్నికలలో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేసిన పార్లమెంటు సభ్యులు,శాసనసభ్యులు,శాసనమండలి సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలందరికి మంత్రి పార్థసారథి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మహిళా దినోత్సవం నిర్వహిద్దాం

మొదటిపేజి తరువాయి

డిఎస్పీ శ్రావణ్ కుమార్, డిసిపివో డా.సూర్యచక్రవేణి, ఇరిగేషన్ ఎస్ఇ పి.నాగార్జునరావు,ఎల్డిఎం డి.నీలాద్రి,పరిశ్రమల కేంద్రం జియం సుబ్రహమణ్యేశ్వరరావు, వ్యవసాయ శాఖ జెడి హబీబ్ భాషా,ఉద్యానశాఖ డిడి రామ్మోహన్, జిల్లా బి.సి. సంక్షేమ అధికారి ఆర్.వి.నాగరాణి,తోపాటు పలుశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలు ఉడికించిన చికెన్,గుడ్లు నిర్భయంగా తినవచ్చు

మొదటిపేజి తరువాయి

అపోహలు లేకుండా ఉడికించిన గుడ్లు, ఉడకబెట్టిన కోడి మాంసము నిర్భయంగా తీసుకోవచ్చుని తెలిపారు. చికెన్ ,గుడ్లు షాపులు, రెస్టారెంటు యజమానులు వ్యాపారాలు యధావిధిగా తమ వ్యాపారాలను కొనసాగించ వచ్చునని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో,అంగన్వాడి సెంటర్లలోవిద్యార్థులకు, చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారంగా గుడ్లు అందిస్తున్నామని తెలిపారు.ప్రజలుఎట్టిపరిస్థితుల్లోనూభయాందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. పక్షులు నుండి ఇతర జంతువులు నుండి మనుషులకు వైరస్ సోకే అవకాశం ఎట్టి పరిస్థితిలో లేదని జిల్లా కలెక్టరు స్పష్టం చేశారు. పౌల్ట్రీ రైతులు గత నాలుగు వారాలుగా ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళతామని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు. శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ గతనెలలో పౌల్ట్రీపారంలో కోళ్లకు వైరస్ సోకటం వలన ప్రజలలో ఆందోళన చెందారని, కోళ్ళ రైతులు చాలా నష్ట పోయారని అన్నారు.జిల్లాలో 300 మంది పౌల్ట్రీ రైతులు ఉన్నారని, 1కోటి60 లక్షలకుపైగాకోళ్ళుపెంపకం జరుగుతుంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఎప్పటికపుడు సహాయక చర్యలు, జిల్లా యంత్రాంగం ఎంతో కష్టపడి పనిచేసి కొన్నిరోజులకే యధాస్థితికి తీసుకురావడం అభినందనీయం అన్నారు. నేను ప్రతిరోజుఒకగ్రుడ్డు తింటానని, అన్ని వయస్సుల వారు నిర్భయంగా చికెన్, గ్రుడ్లులు తినవచ్చునని అన్నారు. నష్టపోయిన కోళ్ళ ఫారంరైతులకు నష్టపరిహారం అందించుట కు, రుణాలు రీషెడ్యూల్ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నా వంతు కృషి చేస్తానని శాసనసభ్యులు అరిమిల్లి రాధాకృష్ణ అన్నారు.జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.ఏ.మురళీకృష్ణ మాట్లాడుతూ పశ్చిమగోదావరి గోదావరి జిల్లా తణుకు మండలం వేల్పూరు గ్రామములోని కృష్ణానందం కోళ్లపారం నుండి ఒక కిలోమీటరు పరిధిలో,పెదతాడేపల్లి గ్రామములోని రామలక్ష్మి కోళ్ల పారం నుండి ఒక కిలోమీటరు పరిధిలో మినహా జిల్లా అంతటా చికెన్, గుడ్లు తినవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో,జిల్లా పశుసంవర్ధక శాఖ డా.కె.మురళీకృష్ణ, పశుసంవర్ధక శాఖ డిప్యూటీడైరెక్టర్లు జావర్ హుస్సేన్, యల్.కె.సుధాకర్, వాకాని ప్రసాదు,తహశీల్దారు డి.వి.వి.యస్.అశోక్ వర్మ, పురపాలక సంఘం కమీషనరు టి.రామ్ కుమార్, యంపిడివో ఆర్.లోహిత్ జయసాగర్,ఏపీ పౌల్ట్రీ ఫెడరేషన్ చైర్మన్ కె.వి.సుబ్బారావు, నెక్ చైర్మన్ మల్లిన శ్రీనివాసరావు, నెక్ అడ్వైజరు డా.బాలస్వామి,వివిధశాఖల అధికారులు, రెస్టారెంట్లు, హోటల్సు యజమానులు, పౌల్ట్రీస్ రైతులు,పెద్ద ఎత్తున చికెన్ మాంసాహార ప్రియులు,స్థానికప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎమ్మెల్సీలకు జనసేన అభినందనలు

మొదటిపేజి తరువాయి

మాధవి,సుందరపు విజయ్ కుమార్,పత్సమట్ల ధర్మరాజు, వంశీకృష్ణ యాదవ్, అరవ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు, ప్రభుత్వాన్ని పట్టభద్రులు మరొకసారి ఆశీర్వదించారని సభలో వక్తలు పేర్కొన్నారు.

# మోడీ ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక విధానాలపై అన్నదాతల ఆగ్రహం

**- సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఏలూరు కలెక్టరేట్ ఎదుట ధర్నా**




**ఏలూరు,మేజర్‌న్యూస్:** కేంద్ర మోడీ ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక విధానాలపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.ఎం) దేశవ్యాప్త పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల జిల్లా సమన్వయ సమితి ఆధ్వర్యంలో ఏలూరు కలెక్టరేట్ ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. మద్దతు ధరలు గ్యారెంటీ చట్టం తీసుకురావాలని, రైతుల పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని, రైతాంగ వ్యతిరేక విధానాలు విడనాడాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (అన్నే భవనం)రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, రైతు కూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ బాషా,బి కేఎంయు రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (స్ఫూర్తి భవనం) జిల్లా కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు మాట్లాడారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు పనులు ఇంకా ప్రారంభించలేదని, సాగునీటి ప్రాజెక్టులు, పంట కాలువలు, డ్రైన్ల నిర్వహణ ప్రైవేట్ సంస్థలకు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాలకు వచ్చే రహదారులకు టోల్ గేట్లు పెడతామని ప్రకటించిందని చెప్పారు. ధర్నా అనంతరం జిల్లా రెవెన్యూ అధికారికి రైతు సంఘాల సమన్వయ సమితి నాయకులు వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు ఘంటా పాపారావు, పి.సుభాష్ చంద్రబోస్,గండిరాజా,రైతు కూలీ సంఘం (ఆంప్ర) నాయకులు పి.పరమేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా కోకన్వీనర్ వెజ్జు శ్రీ రామచంద్రమూర్తి, ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులు కొమరం రామారావు, సాంధ్రుగంగాదేవి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు కూచిపూడి నాగేశ్వరరావు, బికేఎంయు జిల్లా ఉపాధ్యక్షులు గోలిమే బాలయేసు పొట్టేలు పెంటయ్య నాయకులు గుదే ఆశీర్వాదం,ఏఐటియుసి జిల్లా నాయకులు పుప్పాల కన్నబాబు, ఆంధ్రప్రదేశ్ కొబ్బరి రైతు సంఘం నాయకులు బొల్లు రామకృష్ణ,గుదిబండి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్దు

**- విద్యాశాఖ అధికారి ఎంఈఓ డిమాండ్**



**కైకలూరు, మేజర్ న్యూస్,** పాఠశాల వద్ద విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు నిలుపుదల చేయాలని ఎంఈఓ డిమాండ్ చేశారు. స్థానిక వెలమపేట పాఠశాలను ఆనుకొని విద్యుత్ టాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయటం చూసి దిగ్భ్రాంతి చెందారు.

పాఠశాల పరిసరాల ప్రాంతంలో అపాయకరమైన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు వలన విద్యార్థులకు ప్రాణహాని జరిగే ప్రమాదం ఉందని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు నిలుపుదల చేయాలని కోరారు. విద్యుత్ శాఖ టౌన్ ఏఈ తో ఫోన్‌లో మాట్లాడుతూ పాఠశాల పరిసరాలలో టాన్స్‌ఫార్మర్ ఏర్పాటు వ్యతిరేకిస్తూ పాఠశాల కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించిందన్నారు. ఎవరి అనుమతి తీసుకుని పాఠశాల ను అనుకొని ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నారు అని ఏఈని ప్రశ్నించారు. ఈ విషయం ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళతానని ఎంఈఓ అన్నారు.

## బాల్ బ్యాడ్మింటన్ పోటీలో డిగ్రీ కళాశాలకు రెండవ స్థానం



కైకలూరు,మేజర్‌న్యూస్, విజయవాడలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం జరిగిన కృష్ణ యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ బాల్ బ్యాట్మెంటన్ పోటీల్లో వై వి ఎన్ ఆర్ కళాశాల జట్టు రెండవ స్థానం గెలుచుకుందని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం. శివ నాగరాజు తెలిపారు. ఈ కళాశాల నుండి ఎం.శరత్,ఎం.సంపత్ మూడవ సంవత్సరం బి.ఏ విద్యార్థులు ఈనెల 13వ తారీకు బెంగళూరు నార్త్ యూనివర్సిటీలో జాతీయస్థాయికి ఎంపికయ్యారు. జాతీయస్థాయిపోటీల్లోబాగా రాణించి మెరుగైన ప్రతిభ కనబరిచాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై శ్రీలత, వైస్ ప్రిన్సిపాల్ డి.ఉదయ ప్రకాష్ రావు,కళాశాల స్పోర్ట్స్ ఇన్చార్జి డాక్టర్ ఎం.హరిప్రసాద్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం.శివ నాగరాజు,కళాశాల అధ్యాపక బృందం,అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు .

# పేదలకు ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలి



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఉపాధి లేని గ్రామీణ పేదలకు ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించి వలసలను నివారించాలని కోరుతూ జిల్లా రెవెన్యూ అధికారికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి కే యం యు) నాయకులు బుధవారం వినతిపత్రం సమర్పించారు. బి కే యం యు రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఏలూరులో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. గ్రామీణ పేదలు వలసల నివారణకై ఉపాధి హామీ పనులు కుటుంబానికి సంవత్సరానికి 200 రోజులు పనులు కల్పించి,రోజు కూలి 700 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ డిఆర్ఓ కు విజ్ఞాపన పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా బీకేఎంయు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు బకాయి పడ్డ కూలీ డబ్బులు తక్షణమే చెల్లించాలని కోరారు. అలాగే ఫిబ్రవరి 17వ తేదీన కొయ్యలగూడెం మండలం కుంతల గూడెంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలపై ట్రాక్టర్ దూసుకెల్లడం వల్ల ఒక కూలి అల్లే భాగ్యవతి మరణించిందని మరో ముగ్గురు గాయపడ్డారని వెంకటేశ్వరరావు డిఆర్ఓకి తెలిపారు. మరణించిన కూలి కుటుంబానికి 10 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. తీవ్రంగా గాయపడ్డ కూలికి 5 లక్షల రూపాయలు స్వల్పంగా గాయపడ్డ ఇద్దరు కూలీలకు ఒక్కో కుటుంబానికి రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొలిమే బాల యేసు జిల్లా నాయకులు పొట్టేలు పెంటయ్య గుదే ఆశీర్వాదం కే నాగేశ్వరరావు ఆర్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## స్టాక్ మార్కెట్లో విజయవంతం కావాలంటే ఓపిక,విశ్లేషణ ముఖ్యం



**ఏలూరు,మేజర్‌న్యూస్:** స్థానిక సెయింట్ థెరిస్సా మహిళా స్వయం ప్రతిపత్తి కళాశాలలో మేనేజ్మెంట్ విభాగం వారు స్టాక్ మార్కెట్ నిర్వహణపై నిర్వహించిన ఒక కార్యక్రమంలో సర్ సి ఆర్ రెడ్డి కళాశాల ఎంబీఏ ప్రోగ్రామ్ ఆఫీసర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ శ్రీనివాసరావు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్ మేనేజ్మెంట్,ఆర్థిక ప్రణాళిక పై విలువైన జ్ఞానాన్ని విద్యార్థినులకు అందించారు. కార్యక్రమంలో డాక్టర్ విజయ్ కుమార్ విద్యార్థులు మార్కెట్ ధరలను అర్థం చేసుకోవడానికి,సమాచారంతో కూడిన పెట్టుబడి నిర్ణయాలు తీసుకోవడానికి నిజజీవిత ఉదాహరణలను గూర్చి చర్చించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ నర్సి విద్యార్థుల ఆర్థిక అక్షరాస్యత,పెట్టుబడుల అవగాహనను పెంపొందించడంలో గల ప్రాముఖ్యతను గురించి గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంబీఏ, బిబిఏ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని మేనేజ్మెంట్ విభాగాధిపతి మిస్సెస్ పి విజయలక్ష్మి ,ఇతర అధ్యాపకులు నిర్వహించారు. నిర్వాహకులను కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ,క్రిస్టియన్, పీజీ డైరెక్టర్,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ సుశీల,ఇతర అధ్యాపకులు అభినందించారు.

## గీత కార్మికులకు మద్యం షాపులటెండర్లు - డ్రాకు హాజరుకండి

**- జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనుబాబు వెల్లడి**



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రకటించిన మేరకు జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలో గీత కార్మికులు మద్యం షాపులకు దరఖాస్తు చేసినవారు ఈ నెల 6వ తేదీన నిర్వహించు డ్రాకు హాజరు కావాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే శ్రీనుబాబు ప్రకటనలో తెలిపారు. ఏలూరులోని కలెక్టర్ కార్యాలయంలో గోదావరి మీటింగ్ హాల్ నందు ఈనెల 6వ తేదీన ఉదయం 8 గంటల నుంచి మద్యం టెండర్లను డ్రా తీయనున్నారని తెలిపారు. మద్యం షాపులకు దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ఆఫ్లైన్ ద్వారా టెండర్లు వేసిన ప్రతి ఒక్కరు డ్రాకు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

## క్రౌడ్ మేనేజ్మెంట్ చైర్మన్‌గా బొలిశెట్టి నియామకం అభినందనీయం




**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** ఈ నెల 14న జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలకు క్రౌడ్ మేనేజ్మెంట్ చైర్మన్ గా ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస నియామకం అభినందనీయం అని పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి అన్నారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా యువ నాయకులు బొలిశెట్టి రాజేష్ హాజరయ్యారు. పిఠాపురంలో చిత్రాడ వద్ద జరిగే ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో జన సమీకరణ చేయాలని అందుకు తగ్గట్లుగా కొన్ని కమిటీలను ఏర్పాటు చేయవలసి ఉందని, వాటి కార్యాచరణ పై నియోజకవర్గ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ఉన్న అగ్రశ్రేణి నాయకులు ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భీమడోలు మండలంలో జెసి ధాత్రి రెడ్డి సుడిగాలి పర్యటన





– ఏలూరు కాలువలో తూడు,గుర్రపుడెక్క తొలగింపు పనులు పరిశీలన
– అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం అందించాలి

**భీమడోలు,మేజర్ న్యూస్ :** అంగన్వాడీ కేంద్రాలలో మహిళలు, పిల్లలకు ప్రభుత్వం నిర్దేశించిన పౌష్టికాహారం అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి అధికారులను ఆదేశించారు. భీమడోలు మండలంలో బుధవారం జేసీ సుడిగాలి పర్యటన చేసి వివిధ శాఖల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పాతూరు లోని ఎంపిపి స్కూల్ లో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని జేసీ సందర్శించి,అక్కడమహిళలు,పిల్లలకు అందుతున్న సేవలను జేసీ పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ మహిళలు, పిల్లల్లో పౌష్టికాహారలోపం,రక్తహీనత నివారించడం ద్వారా మాతా,శిశు మరణాలు అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా మహిళలు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పూర్తిస్థాయిలో పౌష్టికాహారం అందిస్తున్నదని, ప్రభుత్వం నిర్దేశించిన పౌష్టికాహారాన్ని మహిళలు, పిల్లలకు అందించేలా అంగన్వాడీ సిబ్బంది పనిచేయాలన్నారు. గర్భిణీల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించి వాక్సినేషన్ చేయించాలన్నారు. అంగన్వాడీ లోని ప్రీ స్కూల్‌లో పిల్లలకు విద్య పట్ల ఆసక్తి కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్లు వంటి మౌలిక సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఏలూరు కాలువలో తూడు, గుర్రపుడెక్క తొలగింపు పనులను జేసీ పరిశీలించారు. తూడు,గుర్రపుడెక్క తొలగింపు పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేసి, శివారు గ్రామాలకు త్రాగు, సాగు నీరు అందేలా చూడాలన్నారు. అనంతరం గుండుగొలనులో ఎండి యు వాహనాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీని పరిశీలించారు. లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి రేషన్ అందించాలన్నారు. అనంతరం సూరప్పగూడెంలో రీ సర్వే పనులను పరిశీలించారు. అనంతరం భీమడోలు తహసీల్దార్ కార్యాలయం చేరుకొని రికార్డులను పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ వెంట ఏలూరు ఆర్డీవో అచ్యుతఅంబరీష్,ఇరిగేషన్‌శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. నాగార్జునరావు, సర్వే ఏడి అన్సారి,తహసీల్దార్ రమాదేవి, ఐసిడి ఎస్ సిబ్బంది, ప్రభుత్వులు పాల్గొన్నారు.

# నిర్వాసితుల సొమ్ము కాజేసిన వారిపై చర్యలు తీసుకోండి

– ప్యాకేజీ అందించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు అసెంబ్లీలో ఎమ్మెల్యే

**జీలుగుమిల్లి ,మేజర్ న్యూస్ :** నిర్వాసితుల భూములను కౌలుకిచ్చి కోట్ల రూపాయలు బొక్కేసిన ప్రజాప్రతినిధులపై కఠిన చర్యలు తీసుకోవాలని అసెంబ్లీలో గలమెత్తి ప్రభుత్వాన్ని కోరినట్లు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెలిపారు. వేలేరుపాడు, కుక్కునూరు,బుట్టాయగూడెం నిర్వాసితులకు చెందాల్సిన 3900 ఎకరాల భూమిని పదివేల రూపాయలు చొప్పున తీసుకుని 60 నుంచి 70 వేల రూపాయలు వరకు ఇతరులకు కౌలుకు ఇచ్చి కోట్లాది రూపాయలను గత ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులు నాయకులు దండుకున్నారని ఆ సంఘటన పై విచారణ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. నిర్వాసిత మండలాల ఆర్ అండ్ ఆర్ సమస్యలపై ప్రత్యేక అధికారిగా కలక్టర్ ను నియమించాలని దాని ద్వారా నిర్వాసితుల సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో ఉన్న నాయకులు నిర్వాసిత గిరిజన రైతులకు చెందిన పొల్లాలో అవకతవలకు పాల్పడ్డారని వారి పై చర్యలు తీసుకోవాలని కోరారు. పోలవరం ప్రాజెక్టు కోసం 6705 కోట్ల రూపాయలను విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు



నాయుడుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు విద్యా శాఖ మంత్రి లోకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.అలాగే పోలవరం నియోజకవర్గం అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరినట్లు వెల్లడించారు.

# 8న మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

– వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 8న ప్రకాశం జిల్లా మార్కాపురంలో రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి చాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో ముందస్తు ఏర్పాట్లపై ఆమె సమీక్షా సమాశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమంతో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగంగా 'లక్ పతి దీదీస్' అనే పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు వంద మంది మహిళా ఎంట్రెప్రెన్యూర్లనుముఖ్యమంత్రి సత్కరించనున్నట్లు ఆమె తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా వంద చేనేత మహిళా కళాకారులను గుర్తించి ఒక్కొక్కరికి రూ.10 లక్షలవరకు రుణసదుపాయం కల్పించబో తున్నట్టు తెలిపారు. చేనేత వస్త్రాలు,హస్తకళలకు సంబంధించిన స్టాళ్లనుకూడాఏర్పాటు చేయబోతున్నామన్నారు. పీఎం విశ్వకర్మ పథకం కింద దాదాపు 1300 మంది అర్హులైన మహిళలకు రూ.1,300 కోట్ల మేర రుణాలను అందచేయనున్నట్లు తెలిపారు.అన్ని జిల్లాల్లో ఆరోజు, పార్లమెంట్ సభ్యులను స్థానిక శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజాప్రతినిధుల్లో ఆధ్వర్యంలో పై కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె పేర్కొన్నారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికిజిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి హాజరయ్యారు.

## 8న జరిగే లోక్ అదాలత్ కేసుల పరిష్కారానికి పోలీసు అధికారులతో సమీక్ష



**ఏలూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ బుధవారం ఏలూరు, జంగారెడ్డిగూడెం, భీమడోలు,చింతలపూడి కోర్టుల పరిధిలోని పోలీసు అధికారులతో మార్చి 8వ తేదీన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ నందు రాజీ యోగ్యమైన క్రిమినల్ కేసుల పరిష్కారం నిమిత్తం సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ మాట్లాడుతూ కేసుల పరిష్కారానికి పోలీసులు కక్షిదారులతో సంప్రదింపులు జరపాలని, రాజీకి అనుకూలమైన కేసులను ఇప్పటికే గుర్తించడం జరిగిందని ఆ కేసులలో కక్షిదారులకు అవగాహన కలిగించి రాజీకి ప్రయత్నించాలని అలాగే చిన్న చిన్న భేదాభిప్రాయాలు ఉన్న పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్మన్‌చే కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రత్యక్షంగా గాని ఆన్లైన్ విధానం ద్వారా గాని ఉపయోగించుకునే విధముగా కక్షిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే కేసుల పరిష్కరించడానికి న్యాయ సలహాలు లేదా సహాయం కావలసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థను 15100 లేదా 08812 224555 సంప్రదించాలని సూచించారు.

## నేడు మద్యం షాపులకు లాటరీ : ఎక్సైజ్ సీఐ రాంబాబు



**నరసాపురం,మేజర్ న్యూస్:** కళ్ళు గీత కులస్తులకు ప్రభు త్వం కేటాయించిన మద్యం షాపులకు గురువారం లాటరీని నిర్వహిస్తున్నట్లు నరసాపురం ఎక్సైజ్ సీఐ ఎస్ రాంబాబు తెలిపారు. భీమవరంలోని జిల్లా కలెక్టర్ సమక్షంలో ఈ కార్య క్రమం జరుగుతుందన్నారు. నరసాపురం నియోజకవర్గంలోని నరసాపురం రూరల్, మొగల్తూరు, నరసాపురం అర్బన్ లకు సంబంధించి ప్రభుత్వం మూడు షాపులను గీత కులస్తులకు కేటాయించింది అన్నారు. ఈ షాపులకుగాను మొత్తం 73 మంది దరఖాస్తు చేసుకోగా అత్యధికంగా మొగల్తూరు మండలం నుండి 37 దరఖాస్తులు, నరసాపురం రూరల్ 18, నరసాపురం అర్బన్ 18 దరఖాస్తులు వచ్చాయన్నారు. వాస్తవానికి ఫిబ్రవరి 10వ తేదీనే ఈ షాపులకు లాటరీ నిర్వహించాల్సి ఉందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా వాయిదా వేశారన్నారు. లాటరీలో షాపు దక్కిన దరఖాస్తుదారులకు లైసెన్స్ ఫీజులో 50 శాతం రాయితీ లభిస్తుందని సిఐ రాంబాబు తెలిపారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి


– స్త్రీ నిధి ఏజీఎం కృష్ణమ నాయుడు



**నరసాపురం, మేజర్ న్యూస్ :** డ్వాక్రా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని స్త్రీ నిధి ఏజీఎం కృష్ణమనాయుడు అన్నారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో డ్వాక్రా మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 2024 –25 సంవత్సరానికి సంబంధించి నరసాపురం మండలంలోని 6,993 మంది డ్వాక్రా మహిళలకు రూ 4.70 కోట్లు రుణాలుగా అందించడం జరిగిందన్నారు. శ్రీనిధి బ్యాంకు ద్వారా డ్వాక్రా మహిళలకు వారి కుమార్తెల వివాహ నిమిత్తం పావలా వడ్డీకి రు లక్ష వరకు రుణ సదుపాయం ఉందన్నారు. అలాగే విద్యా రుణాలుగా కేజీ నుండి పీజీ వరకు చదువుకునే డ్వాక్రా మహిళల పిల్లల చదువుల కోసం పావలా వడ్డీకే రుణ సదుపాయం ఉందని ఏజీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి బ్యాంకు మేనేజర్ చిట్టిబాబు,వెలుగు ఏపిఎం జక్కంపూడి నాగభూషణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పుటేరు ప్రక్షాళన చేయాలి - అసెంబ్లీలో గళం విప్పిన డా.కామినేని

– డ్రైన్లు గుర్రపు డెక్క, కిక్కిసు తొలగించి పూడికలు తీయాలి



**కైకలూరు,మేజర్ న్యూస్,** కైకలూరు నియోజకవర్గం సమస్యలపై ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్ అసెంబ్లీలో మాట్లాడుతూ సాగునీటి కాలువలు, మురుగునీటి డ్రైన్లు, ఉప్పుటేరు ప్రక్షాళనకై అసెంబ్లీలో గళం విప్పిన కామినేని శ్రీనివాస్. గత ప్రభుత్వం హయాంలో కాల్వల నిర్వహణ శూన్యం కాంట్రాక్టర్లు 49 శాతం లెస్ టెండర్లు దక్కించుకొని పనులు చేయకపోవుట వలన కాలువలన్నీ పూడికతో నిండిపోయి మేటలు వేసి ఉన్నవి. ఎగువన ఉన్న రైవీస్ కాలువ పుల్లేరు కాలువలపై నిర్వహణ పనులు అగ్రిమెంట్ ప్రకారం కాంట్రాక్టరు గుర్రపుడెక్కను తొలగించి కాలువ గట్ల అవుట్ సైడ్ స్లోప్ నందు వేయవలసియుండగా ఆ మొక్క గుర్రపుడెక్కను దిగువకు తోసి వేయడం జరుగుతోందన్నారు. దీని వలన దిగువ ప్రాంతంలో ఉన్న పోల్ రాజ్ కాలువ, క్యాంబెల్ కాలువ, మోటూరు కాలువ, ,వాటి బ్రాంచి కాలువలకు సాగునీటి కంటే గుర్రపుడెక్క ఎక్కువ మోతాదులో వచ్చి చేరుతుంది. అంతేకాకుండా కైకలూరు నియోజకవర్గం నందు శివారు ఆయకట్టు మీరము కాలువలను దృష్టిలో ఉంచుకొని కిక్కిసు, గుర్రపు డెక్క నిర్మూలనకు,పూడిక తీతకు వీలైనంత ఎక్కువ నిధులు ఇచ్చినచో నీటి సంఘాలతో సంతృప్తికరముగా పనులు చేస్తాము అని కామినేని అన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి నిర్వహణ లేనందున కిక్కిసు,గుర్రపుడెక్క అన్ని డ్రైన్లను మూసివేయడంతో డ్రైన్ల యందు నీటి ప్రవాహము లేకపోవుట వలన చేపల, రొయ్యల చెరువుల యందు వైరస్సులు వ్యాపించి ఆ నీటి నందు రోజు రోజుకి వైరస్ రూపాంతరం చెంది పక్కన ఉన్న చెరువులను అంటుకొని ఆక్వా పరిశ్రమను తీవ్ర నష్టాల్లోకి తీసుకు వెళ్లిందని ఆయన తెలియజేశారు. ఉప్పుటేరును 12 వేల క్యూసెక్కులకు సామర్థ్యం పెంచి అభివృద్ధి చేయాలని ఇరిగేషన్, పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యుఎస్ శాఖలలో 40శాతం వరకే పోస్టు భర్తీ అయ్యివున్నాయి. మిగిలిన 60శాతం పోస్టు సచివాయాలయ వ్యవస్థను పునర్వ్యాకీకరణ చేసినప్పుడు ఈ శాఖలలోని ఖాళీ పోస్టులను భర్తీచేయవలసిందిగా కోరారు. ఈ విషయాలపై రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించి కామినేని చెప్పిన అంశాలపై సమీక్ష నిర్వహించి త్వరలోనే నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

# ప్లాస్టిక్ కవర్లు అమ్మితే చర్యలు తప్పవు

## : కమిషనర్ అంజయ్య



**నరసాపురం, మేజర్న్యూస్ :** పట్టణంలోని వ్యాపార సముదాయాలలో వ్యాపారులు 120 మైక్రాన్స్ మందం కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లను అమ్మినా,వాడినా చర్యలు తప్పవని మున్సిపల్ కమీషనర్ ఎం.అంజయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని పలు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లు ఉన్న దుకాణాలకు 12వేలు జరిమానా విధించారు. నిషేధాజ్ఞలు ఉల్లంగించిన వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. దుకాణాలలో వచ్చే చెత్తను రోడ్ల మీద గానీ, ఖాళీ ప్రదేశాలలో వేయకుండా చెత్తడబ్బాలలో వేసి పారిశుధ్య సిబ్బందికి అందచేయాలని సూచించారు. తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్సులు కలిగి ఉండాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ ఐ ఎ.నానాజీ, సానిటరి ఇన్స్పెక్టర్ వేంద్ర ప్రసాద్, సానిటరి మేస్త్రి కిషోర్ నరేష్ సచివాలయ సిబంది పాల్గొన్నారు.

## పలు దేవాలయాల

# హుండీలు లెక్కింపు



**నర్సాపురం,మేజర్న్యూస్ :** పట్టణం, మండలంలోని పలు దేవాలయాల హుండీలను బుధవారం లెక్కించారు. మొగల్తూరు గ్రూపు దేవాలయాల కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో జరిగింది.ఎంబర్ మన్నారు స్వామి దేవాలయ హుండీలో 1,81,217, మదన గోపాల స్వామి దేవాలయ హుండీలో 24,856, వెంకటేశ్వర స్వామి ఆలయ హుండీలో36,097, సీతారామ స్వామి దేవాలయ హుండీలో 4,908 రూపాయలు భక్తులు కానుకలుగా సమర్పించినట్టు ఆలయాల ఈవో ఆర్ వి వి యస్ రామచంద్ర కుమార్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిబ్బంది తంగేళ్ల వెంకటేశ్వరరావు, కే చంద్రశేఖర్, ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పాలనపై అన్ని వర్గాల ప్రజల్లో విశ్వాసం



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో చంద్రబాబు 9 నెలల పాలనలో జరిగిన అభివృద్ధి – సంక్షేమం పట్ల అన్ని వర్గాల ప్రజల్లో విశ్వాసం ఉందని,అందుకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే నిదర్శనమని కూటమి నాయకులు తెలిపారు. విజయం చేకూర్చిన పట్టభద్రులకు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. పాలకొల్లు నియోజకవర్గంలో మంత్రి రామానాయుడు ఆదేశాల మేరకు పాలకొల్లు పట్టణ, పాలకొల్లు ఎలమంచిలి పోడూరు మండలాల్లో వేర్వేరుగా జరిగిన విలేకరుల సమావేశంలో కూటమి నాయకులు మాట్లాడారు. మంత్రి రామానాయుడు సూచనలు, సలహాలతో కూటమి నాయకులు సమన్వంతో పనిచేయడం వల్లనే ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ భారీ మెజార్టీతో విజయం సాధించారన్నారు . టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చేటి బాబు మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోడీల కలయికతోనే మంచి జరుగుతుందని నమ్మకం ప్రజల్లో ఉందన్నారు. జనసేన నియోజకవర్గ కన్వీనర్ బోనం చిన్న బాబు, బిజెపి నాయకులు జక్కంపూడి కుమార్ , నాయకులు పొట్నూరి శ్రీనివాసరావు, జగ్గోత్ రాంబాబు, బోనం మునుసూబు, తుల రామలింగేశ్వరరావు, సెడగం సురేంద్ర, బీట్ల లక్ష్మీనారాయణ,మీసాల రాము, బందెల భాస్కం రావు తదితరులు మాట్లాడారు.

లంకలకోడేరులో నాయకులు పాముల రజిని కుమార్, ఇంటి శ్రీరాములు, అందే కోటి వీరభద్రం, సాగా సత్యనారాయణ, నెక్కంటి ఆదినారాయణ, పెనుమచ్చ సత్యనారాయణ రాజు, కుడక కోటేశ్వరరావు, మరిశెట్టి వెంకటరమణ, తాళ్లూరి విజయలక్ష్మి, నెక్కంటి దుర్గారావు తదితరులు మాట్లాడారు.ఎలమంచిలో జరిగిన సమావేశంలో నాయకులు మామిడి చెట్టు పెద్దిరాజు, ఆరిమిల్లి చిన్ని, బొప్పన హరి కిషోర్, కడలి గోపాలరావు,పీతల శ్రీనివాస్,రుద్రరాజు సత్యనారాయణ రాజు,మాతరత్నంరాజు, చిట్టూరి సీతారామాంజనేయులు, శిరగారపల్లి బాలాజీ, జనసేన వరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

## : జనసేన నేత చాగంటి



**నరసాపురం, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ ఆవిర్భావ సభ ను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఈ కార్యక్రమానికి సంబంధించి కొత్తపేట నియోజకవర్గ సమన్వయ కర్త చాగంటి మురళీకృష్ణ కోరారు. బుధవారం ఆయన స్థానిక ంగా విలేకరులతో మాట్లాడారు. ఈనెల 14వ తేదీన పిఠాపు రంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం చరిత్రలో మిగిలిపోయేలా నిర్వహించేందుకు పార్టీ నాయకత్వం కృషి చేస్తుందన్నారు. పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా నాయకులు, కార్యకర్తలు పనిచేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారన్నారు. సభ విజయవంతానికి పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తున్నారని చాగంటి తెలిపారు.

## పొగాకు బేరన్ దగ్ధమైన రైతుకు మాజీ ఎమ్మెల్యే బాలరాజు పరామర్శ



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** జీలుగుమిల్లికి చెందిన రైతు కొప్పుల ప్రసాద్ పొగాకు బేరన్, పొగాకుతో పాటు ఇటీవల దగ్ధమైంది. విషయం తెలుసుకున్న పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు బుధవారం రైతు కొప్పుల ప్రసాదు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జరిగిన సంఘటనపై వివరాలు తెలుసుకున్నారు. పొగాకు బేరన్ దగ్ధం కావడంతో తీవ్రంగా నష్టపోయానని రైతు ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు.ధైర్యంగా ఉండాలని తామంతా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు సంద ప్రసాద్, టౌన్ అధ్యక్షులు కక్కిరాల చక్రధర్, చిట్టి బొమ్మ శ్రీనివాస్, గంగుల రమేష్, కుసుమ వెంకటేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థుల విజయంతో నాయుడు నివాసంలో సంబరాలు



**నర్సాపురం, మేజర్ న్యూస్:** తూర్పు పశ్చిమ, కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీలుగా కూటమి అభ్యర్థులు అత్యధిక మెజారిటీతో గెలు పొందడంతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలియతి రాజా రామ్మోహన్ నాయుడు నివాసంలో సంబరాలు జరుపుకున్నా రు. పేరాబత్తుల రాజశేఖర్, ఆలపాటి రాజాలకు ఈ సందర్భంగా నాయుడు శు భాకాంక్షలు తెలిపారు. బుధవారం ఆయన నివాసంలో స్వీట్లు పంచి, బాణాసంచా కాల్చారు.ఈ సందర్భంగా నాయుడు ఒక ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబు నాయకత్వాన్ని ప్రజలు విశ్వసిస్తున్నారని, అందుకు నిదర్శనం ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీగా రాజశేఖర్, రాజాలు అత్యధిక మెజారిటీతో గెలుపొందడమేనని అన్నారు. ఈ విజయంతో భాగస్వాములైన ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలకు, పట్టభద్రులకు కొవ్వలి నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయుడు వ్యక్తిగత కార్యదర్శి సంకు భాస్కరనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జగదాంబ తల్లి ఉత్సవాలలో అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు

**– సిఐ బి వెంకటేశ్వరరావు,ఎస్సై పి.నవీన్ కుమార్ హెచ్చరిక**



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** జీలుగుమిల్లిలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ జగదాంబ తల్లి అమ్మవారి 68వ వార్షిక మహోత్సవాలు ప్రశాంతంగా జరగడానికి ప్రజలు సహకరించాలని,ఎవరైనా అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జీలుగుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ హెచ్చరించారు. బుధవారం సర్కిల్ కార్యాలయంలో ఎస్సై పి నవీన్ కుమార్‌తో కలిసి పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ నుంచి 12వ తేదీ వరకు శ్రీ జగదంబ తల్లి అమ్మవారి ఉత్సవాలు నిర్వహిస్తున్నారని ఉత్సవాలలో భాగంగా జరిగే కార్యక్రమాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆకతాయిలు ఎవరైనా మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించి ఉత్సవాలను తిలకించి వెళ్లాలని సూచించారు. అంతేకాకుండా ఒకరు పై ఒకరు ఆధిపత్యం అంటూ గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. అలాగే ఉత్సవాలు నిర్వహించే కమిటీ వారు కుటుంబ సమేతంగా వీక్షించే కార్యక్రమాలు నిర్వహించాలని ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుమతి ఇవ్వలేదంటూ పేర్కొన్నారు. అమ్మవారి ఉత్సవాలలో పాల్గొన్న ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# సకల కోటి శాంతి సౌఖ్యముతో వర్ధిల్లాలి : శ్రీ మాతాజీ





**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** ఈ నెల 12 నుండి 17 వరకు భీమవరం పట్టణములో జరగబోవు శ్రీ కాళీ వనాశ్రమం శ్రీ బాబూజీ మహారాజు వారి ప్రతిష్ట కార్యక్రమమునకు భక్తులందరినీ ఆహ్వానించుట కొరకు శ్రీ కాళీవన ఆశ్రమ పీఠాధిపతులు పూజ శ్రీ యోగిని చంద్రకాళీ ప్రసాద్ మాతాజీ వారు తాడేపల్లిగూడెం స్థానిక శ్రీ ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు జరిగిన కార్యక్రమము లో ఆశ్రమ వాసులు శ్రీనివాస రామానుదాస్, డాక్టర్ స్వర్ణ భగత్ తత్వం గురించి ప్రవచనం రూపములో అందించినారు. భక్తులందరినీ ఉద్దేశించి శ్రీ మాతాజీ వారు బోధను అనుగ్రహించారు. వారి బోధలో శ్రీ సద్గురు లక్ష్మీనారాయణ నక్షత్రేష్ఠ విశ్వశాంతి మహాయాగం సర్వ మానవాళి శుభం కొరకు భక్తులు తహతహలాడుతున్నందున నక్షత్ర శాంతి పర్యావరణ పరిరక్షణ, విశ్వమందలి సకల కోటి శాంతి సౌఖ్యముతో వర్ధిల్లాలని 16 మంది ఋత్వికులు నిర్వహించబడుచున్నది. ప్రతి నిత్యం 27 నక్షత్రలకు నవగ్రహలకు జపము హెూమముతోబాటు శాంతి హెూమం ప్రధానంగా నిర్వహించబడును. ఈ యాగములో పాల్గొన్న వారికి పంచ యజ్ఞ ఫలము ప్రాప్తించును శ్రీ మాతాజీ వారు వారి బోధలో తెలియజేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మాతాజీ వారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

# టిబి ముక్తి భారత్ గ్రామంగా బల్లిపాడు పంచాయతీ

**– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాను నాయక్**



**పాలకొల్లు, మేజర న్యూస్:** లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో బల్లిపాడు గ్రామాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాను నాయక్ సందర్శించి గ్రామ సర్పంచ్ భూపతి రాజు ఇందిరా దేవి గ్రామ సభ్యులు కాగిత అశోక్ తదితరులు కలిసి గ్రామాన్ని టిబి ముక్తి భారత్ గ్రామంగా అనగా క్షయ వ్యాధి రహిత గ్రామంగా ప్రకటిస్తున్నామని తెలియజేశారు. గత సంవత్సరంలో ఈ గ్రామంలో క్షయ వ్యాధి పట్ల సర్వే నిర్వహించి పరీక్షలు చేయగా ఒక్క కేసు కూడా నమోదు కాలేదని పరీక్షల్లో తెలిసిందని తెలియజేశారు. అందుచేత ఈ గ్రామాన్ని క్షయ వ్యాధి రహిత గ్రామంగా ప్రకటిస్తున్నామని తెలిపారు. అనంతరం హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ను సందర్శించి రికార్డులు .రిజిస్టర్లు పరిశీలించి. ఎం ఎల్ హెచ్ పికి. ఏఎన్ఎం కు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అడ్డాల ప్రతాప్ కుమార్. ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు.

# నేడు కోకో రైతుల ఛలో ఏలూరు




ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్: కోకో గింజలను అంతర్జాతీయ మార్కెట్ ధరకు అనుగుణంగా కొనుగోలు చేయాలని, కిలో గింజలకు రూ.900 ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6న గురువారం ఉదయం 10 గంటలకు కోకో రైతుల ఛలో ఏలూరు కలెక్టరేట్ ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు ప్రకటించారు. బుధవారం ద్వారక తిరుమల మండలంలోని పంగిడిగూడెం, సూర్యచంద్రరావు పేట, గొల్లగూడెం, తిమ్మాపురం, ద్వారకాతిరుమల తదితర గ్రామాలలో ఛలో ఏలూరు కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో రైతులతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 50వేల ఎకరాలలో కొబ్బరి, ఆయిల్ పామ్ అంతర పంటగా కోకో సాగు ఉందని, ఏలూరు జిల్లాలో రాష్ట్రంలోనే అత్యధిక విస్తీర్ణం సాగు ఉందన్నారు.వేలకు వేలు రూపాయలు పెట్టుబడి పెట్టి ఎంతో కష్టపడి రైతులు కోకో గింజలు ఉత్పత్తి చేస్తున్నారని చెప్పారు. ఈనెల 6వ న ఉదయం 10 గంటలకు ఏలూరు కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాకు, జిల్లా కలెక్టర్‌కు రాయబార కార్యక్రమానికి అన్ని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కొబ్బరి రైతుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బొల్లు రామకృష్ణ, ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం నాయకులు గుది బండి రమేష్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, పలువురు కోకో రైతులు పాల్గొన్నారు.

# 6న జంగారెడ్డిగూడెంలో నియోజకవర్గ జనసేన సమావేశం



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** ఈ నెల 14 పిఠాపురంలో జరిగే జన సేన ఆవిర్భావ సభ విజయవంతం చేయుటకు సమావేశం నిర్వహిస్తున్నామని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. ఈనెల 6వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు జంగారెడ్డి గూడెంలోనే దండమూడి కళ్యాణ మండపం హాల్ నందు సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఏలూరు పార్లమెంట్ సమన్వయ కర్త, ఏపిఎస్ ఆర్‌టిసి జోనల్ చైర్మన్, ఏలూరు అసెంబ్లీ ఇన్ ఛార్జ్ రెడ్డి అప్పల నాయుడు, డిసిసిబి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు,ఉమ్మడి జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి,పి గన్నవరం నియోజకవర్గం సమన్వయకర్త కరాటం సాయి హాజరువుతున్నారు.కావున నియోజకవర్గంలోని జనసేన కార్యకర్తలు, నాయకులు, వీర మహిళలు,శ్రేయోభిలాషులు,అధిక సంఖ్యలో సమావేశానికి హాజరు కావాలని బాలరాజు పిలుపునిచ్చారు.

## గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి



**వేలేరుపాడు,మేజర్‌న్యూస్:** మహిళా అంతర్జాతీయ దినోత్సవంలో బాగంగా మండలంలోని శివకాశి పురం అంగన్వాడీ కేంద్రంలో బుధవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలకు అవగాహన కార్యక్రమం ,ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సీడిపీఓ లక్ష్మికుమారి మాట్లాడుతూ పౌష్టిక ఆహారం తీసుకోవడం వలన తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలియజేసారు. పాలు, గుడ్లు, పళ్లు,రాగి జావ అధికంగా తీసుకోవాలని సూచించారు. 21 ఏళ్లు నిండిన తర్వాత ఆడపిల్లలు పెళ్లి చేసుకోవాలని కోరారు.ఈ మేరకు ప్రతిజ్ఞ చేశారు.రక్తహీనత వలన అనేక అనారోగ్య లక్షణాలు ఉండే అవకాశం ఉందని,పౌష్టిక ఆహారం తో రక్తహీనత దరి చేరదని అన్నారు.ఈ కార్యక్రమంలో లత,నయామి,రమాదేవి,శ్యామల,సుహాసిని,సీతమ్మ,శారద,జన్మ కుమారి,సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ జగదంబ అమ్మవారి ఉత్సవాలకు జబర్దస్త్ ఆర్టిస్టులు

**– సందడి చేయనున్న బుల్లెట్ భాస్కర్, హైపర్ ఆది,నరేష్, పైమా తదితరుల**





**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** శ్రీ శ్రీ జగదంబ అమ్మవారి 68వ వార్షిక మహెూత్సవం ఉత్సవాల లో సినీ ప్రముఖులు జబర్దస్త్ ఆర్టిస్టులు పాల్గొనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ చిర్రి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 68వ వార్షికోత్సవం ఉత్సవాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 6వ తేదీన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు చే ఉత్సవాలకు అంకుర్పణ చేసి 12వ తేదీ వరకు ఏడు రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాలలో సినీ ఆర్టిస్టులు జబర్దస్త్ ఆర్టిస్టులు బుల్లెట్ భాస్కర్, హైపర్ ఆది, నట నరేష్, పైమా తదితరు ప్రముఖులు పాల్గొన్నట్లు వెల్లడించారు. కుటుంబ సమేతంగా అలరించే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని రకరకాల రంగులరాట్నాలు ఏర్పాటు చేశామని తెలిపారు.

ఉత్సవాలలో విద్యుత్ అలంకరణలు బాణాసంచా కాల్పులు అమ్మవారికి జరిగే ప్రత్యేక అలంకరణలు మరింత ఆకర్షణ వచ్చేలా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు, గ్రామ పెద్దలు జనసేన పార్టీ నాయకులు గద్దమణుగు రవికుమార్ సహకారంతో ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఏలూరు నగరానికి త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు



**- అసెంబ్లీలో మంత్రి నిమ్మలకు ఎమ్మెల్యే బడేటి చంటి వినతి**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** రానున్న వేసవిలో ఏలూరు నగరానికి త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా నీటిపారుదల శాఖామంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తగు చర్యలు చేపట్టాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి విజ్ఞప్తి చేశారు. ఏపి అసెంబ్లీ సమావేశాల్లో బుధవారం జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో ఏలూరు నియోజకవర్గానికి సంబంధించి ప్రస్తుతమున్న ప్రధాన సమస్యను ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నీటిపారుదల శాఖామంత్రికి ఇదేఅంశంపై విన్నవించామన్నారు. ఆయన ఇరిగేషన్ ఉన్నతాధికారులతో మాట్లాడి తగు ఆదేశాలు జారీ చేయించారని, అయితే కిందిస్థాయి అధికారుల్లో సమన్వయ లోపం కారణంగా సమస్య పెద్దదిగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఏలూరుకు సమీపంలోని గోదావరి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో ఇంతకు ముందు 13.5 మీటర్ల నీటి సామర్థ్యం ఉండగా కిందిస్థాయి అధికారుల సమన్వయ లోపం కారణంగా ప్రస్తుతం అది 11.5 మీటర్లకు పడిపోయిందని చెప్పారు. తాను, కార్పొరేషన్ అధికారులు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును తనిఖీ చేసిన సమయంలో ఇరిగేషన్ శాఖ విజ్ఞప్తి మేరకు కాలువ మరమ్మత్తులకు 5లక్షల రూపాయలను ఏలూరు కార్పొరేషన్ నుండి నిధులు కూడా కేటాయించామన్నారు. అయితే అధికారుల మధ్య సమన్వయలోపం కారణంగా సమస్య పెద్దదిగా మారిందని, దీనిపై ప్రత్యేక దృష్టిసారించి తక్షణ చర్యలు తీసుకోకపోతే వేసవిలో నీటిఎద్దడి తలెత్తే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు.

# ద్విచక్ర వాహనదారులపై 82 కేసులు నమోదు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు ఫైర్ స్టేషన్ సెంటర్లో బుధవారం ద్విచక్ర వాహనాలపై వాహన తనిఖీ అధికారులు 82 కేసులు నమోదు చేశారు. తదనంతరం ద్విచక్ర వాహనదారులకు రహదారి భద్రతపై ఉప రవాణా కమీషనరు షేక్ కరీమ్ అవగాహన కల్పించారు. ఇందులో హెల్మెట్ ధరించని, ట్రిపుల్ డ్రైవింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేని,వాహన భీమా కలిగిలేని ద్విచక్ర వాహనాలపై కేసులు నమోదయ్యాయి. హెల్మెట్ను, సీట్ బెల్ట్ ధరించడం వలన కలిగే ఉపయోగాలను, లైసెన్స్ ఆవశ్యకతను వాహన చోదకులకు వివరించారు. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ప్రతీ ద్విచక్ర వాహనదారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని,లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయవద్దని కరీమ్ ద్విచక్ర వాహనదారులను కోరారు. ఈ తనిఖీల్లో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు బి.భీమారావు, ఎస్.బి.శేఖర్, అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు ఎస్.జగదీష్ బాబు, వి.ఎల్. కళ్యాణి, డి. ప్రజ్ఞ పాల్గొన్నారు.

## బూరుగువాడలో భార్యను గొంతు నులిమి చంపిన భర్త : కేసు నమోదు

బుట్టాయిగూడెం, మేజర్ న్యూస్: భార్యాభర్తల మధ్య వివాదం రావడంతో భార్య రేఖామాధురిని (21) చున్నీతో గొంతు నులిమి చంపిన ఘటన మండలంలోని బూరుగు వాడ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం జీలుగుమిల్లి మండలం చంద్రమ్మ కాలనీకి చెందిన పండు సాయికిరణ్ బుట్టాయిగూడెం మండలం బూరుగు వాడ గ్రామానికి చెందిన రేఖా మాధురి గత 8 నెలల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నట్లు తెలియజేశారు.

మంగళవారం సాయంత్రం భార్య భర్తల మధ్య చిన్నపాటి వివాదం రావడంతో ఇరువురి పెద్దలు మాట్లాడి సమస్యను పరిష్కరించి నట్లు పేర్కొన్నారు. ఇరువురిని రేఖా మాధురి తల్లిదండ్రులు స్వగ్రామమైన బూరుగు వాడ తీసుకువచ్చినట్లు చెప్పారు.

బుధవారం ఉదయం రేఖా మాధురి తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్లిన తరువాత భార్యాభర్తల మధ్య మళ్లీ చిన్నపాటి వివాదం ఏర్పడిందని భర్త సాయి కిరణ్ భార్యపై ఆగ్రహంతో ఊగిపోయి భార్య రేఖా మాధురి వేసుకున్న చున్నీతో గొంతు నులిమి చంపినట్లు సాయికిరణ్ ఒప్పుకున్నాడని పోలీసులు తెలియజేశారు. రేఖా మాధురి తండ్రి గొడ్డ శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవానికి తరలిరావాలి

**– ఏలూరు పార్లమెంట్ సమన్వయకర్త అప్పలనాయుడు పిలుపు**




**ఏలూరు,మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఏలూరు పార్లమెంటు నియోజకవర్గాల సమన్వయకర్త, ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్, ఏలూరు జనసేన ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటినుండి నేటి వరకు మారుమూల గ్రామాల్లో ఏ అనారోగ్యం వచ్చినా డోలీలపై మోసుకెళ్లే పరిస్థితి ఇప్పటివరకు సాగిందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ,గ్రామీణ రోడ్ల నిర్మాణ శాఖ మంత్రిగా మారుమూల గ్రామాలకు నేరుగా అంబులెన్స్ చేరుకునే విధంగా,రహదారుల నిర్మాణం చేసిన ఏకైక నాయకుడు అన్నారు. ఈ కార్యక్రమానికి ఏలూరు నియోజకవర్గం నుండి ఉదయం 10 గంటలకు భారీ సంఖ్యలో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలతో తరలి వెళ్ళనున్నామని ఆయన తెలియజేశారు. జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి కావలసిన అన్ని రకాల సదుపాయాలను ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. మీడియా సమావేశంలో జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలి శెట్టి శ్రావణ్ గుప్తా,నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్,ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, కార్యదర్శి ఎట్రించి ధర్మేంద్ర,మీడియా ఇంచార్జ్ జనసేన రవి,నాయకులు వీరంకి పండు, రెడ్డి గౌరీ శంకర్,అల్లు సాయి చరణ్, బోండా రామునాయుడు, బుద్ధ నాగేశ్వరరావు, కూనిశెట్టిమురళీకృష్ణ, మడుగుల మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీ కొని ద్విచక్ర వాహన దారుని కాలుకి తీవ్ర గాయం



**చింతలపూడి,మేజర్ న్యూస్ :** స్థానిక అంతోనీ నగర్ సమీపంలో ప్రధాన రహదారి పై రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనం,కారు ఢీ కొని ద్విచక్ర వాహన దారుని కాలు నుజ్జు నుజ్జు, అయింది. వాహనదారునిది ఎర్రగుంటపల్లి గ్రామం అని సమాచారం. అతడిని స్థానికులు ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నేడు గీత కులాలకు లాటరీ ద్వారా మద్యం షాపులు కేటాయింపు

**భీమవరం,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పశ్చిమగోదావరి జిల్లాలో గీత కులాలకు కేటాయించినటువంటి 18 షాపులకు 6వ తేదీ గురువారం భీమవరంజిల్లా కలెక్టర్ ఆఫీసు పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు మధ్యాహ్నం 3గంటలకు పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ ద్వారా షాపులు కేటాయించబడతా యని డాక్టర్ ఆర్.ఎస్ కుమరేశ్వరన్ ఒక ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తుదారులందరు మధ్యాహ్నం 3 గంటలకు పిజిఆర్ఎస్ సమావేశ మందిరంకు రావాల్సిందిగా కోరారు. ప్రతి ఒక్క ధరఖాస్తుధారుడు ధరఖాస్తుతోపాటు ఎంట్రీ పాస్, కుల ధ్రువికరణ సర్టిఫికేట్, ఆథరైజేషన్ లెటర్ మొదలగు సంబంధిత పత్రాలను తీసుకుని రావాలి. 2025–26వ సంవత్సరమనకుగాను, రూపాయలు 16,04,167 నుండి 18,95,833 కనిష్ట,గరిష్ట లైసెన్సు ఫీజుగా గవర్నమెంట్ వారు నిర్ణయించారు.

## పండుగ వాతావరణంలో మహిళా దినోత్సవ వేడుకలు

**– 8వ తేదీన బివి రాజు కళాశాల సమావేశ మందిరంలో ఏర్పాట్లు**




**భీమవరం,మేజర్ న్యూస్ :** మహిళల ఆర్థిక సాధికారిత, భద్రతా, రక్షణ చర్యలు ఇనుమడించేలా సంబంధిత శాఖల సమన్వయంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి తెలిపారు. బుధవారం అమరావతి నుండి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల నిర్వహణపై రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎ.సూర్య కుమారీ ఇతర అధికారులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించుకోవాలని, స్థానిక ప్రజా ప్రతినిధులను, మహిళలని, ప్రముఖులను భాగస్వామ్యం చేసుకుంటూ విజయవంతంగా వేడుకలను నిర్వహించుకోవాలని మంత్రి పేర్కొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో ప్రత్యక్ష ప్రసారం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు,మహిళలకు కల్పిస్తున్న అవకాశాలను తెలియ జేయాలన్నారు. వివిధ రంగాలలో మంచి సేవలు అందించిన ఉత్తమ మహిళలను ఎంపిక చేసి వారికి సన్మాన కార్యక్రమాలు నిర్వహించి, వారితో సందేశాలు ఇప్పించి మిగతా మహిళలకు స్ఫూర్తిని కలిగించే కార్యక్రమాలు చెప్పట్టాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఐసిఐడియస్ అధికారి బి.సుజాత రాణి, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# కరోనా బాధిత పిల్లలకు ప్రేమ,ఆప్యాయతలు పంచాలి






**– వారి బాధ్యతలను చూసే కుటుంబ సభ్యులు, సంరక్షకుల సేవలు అభినందనీయం**

**భీమవరం,మేజర్న్యూస్ :** కరోనాతో చనిపోయిన కుటుంబాల పిల్లలకు ప్రేమ,ఆప్యాయతలను పంచి సమాజంలో ఉన్నత స్థానాలకు చేరే విధంగా మనమంతా కృషి చెయ్యాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కలెక్టరేటు పిజిఆర్ యస్ సమావేశ మందిరంలో జిల్లా ఐసిడియస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య స్కీమ్ కింద స్పాన్సర్షిఫ్ ప్రోగ్రామ్ ద్వారా కరోనా బాధిత పిల్లలతో జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. మిషన్ వాత్సల్య పథకం ద్వారా సాయం పొంది బాగా చదువుకుంటున్నామని, మాకు ఎటువంటి ఇబ్బందులు లేవని, కాని మాకు అప్పుడప్పుడు చనిపోయిన తల్లిదండ్రులు గుర్తుకొస్తున్నారని బాధిత పిల్లలు కన్నీళ్లు పెట్టుకున్నారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి భాధా హృదయంతో పిల్లలను దగ్గరికి తీసుకుని ధైర్యం చెప్పారు. ప్రతి ఒక్కరిని పలకరించి ఏమి చదువుచున్నారు, మీ కుటుంబ సభ్యులు బాగా చూసుకుంటున్నారా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని తెలుసుకుని బాగా చదువుకోవాలని పిల్లలకు జిల్లా కలెక్టర్ హితవు పలికారు. బాధిత పిల్లలకు కుటుంబ సభ్యులకు,సంరక్షకులకు జిల్లా కలెక్టర్ ఆశీస్సులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ కరోనా బాధిత పిల్లల పట్ల ప్రేమా ఆప్యాయతలను పంచి సమాజంలో ఉన్నత స్థానాలకు చేరేవరకు జిల్లా యంత్రాంగం మీకు అండగా ఉంటుందని భరోసానిచ్చారు. కరోనా మహమ్మారి వలన కొందరికి తల్లి, మరికొందరికి తండ్రి, మరి కొందరికి తల్లిదండ్రులు కోల్పోయిన వారు ఉన్నారని ఇది బాధాకర సంఘటనని, మనమంతా అండగా ఉండి వారిని ముందుకు తీసుకువెళ్ళే బాధ్యతను తీసుకోవాలని అన్నారు. బాధిత పిల్లలకు, ఇతర అవసరాలు కలిగిన పిల్లలకు పౌష్టికాహారం, విద్య, చదువు కునుటకు మిషన్ వాత్సల్య పథకం ద్వారా జిల్లాలో 358 మందికి నెలకు రూ.4 వేలు రూపాయలు చొప్పున ఇవ్వడం జరుగుతుందని ఇప్పటికీ ఏడాది పూర్తయిందన్నారు. ఈపథకంమూడుసంవత్సరాలపాటు కొనసాగుతుందని, అయినా కూడా చదువులు పూర్తయి ఉన్నత స్థితికి చేరేవరకు జిల్లా యంత్రాంగం మీకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐసిఐడియస్ అధికారి బి.సుజాతరాణి, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆర్.రాజేష్, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ,జిల్లా ఐసిడియస్, జిల్లా బాలల సంరక్షణ కార్యాలయం సిబ్బంది, భాధిత పిల్లలు,వారి కుటుంబ సభ్యులు,సంరక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలో కృషి చేసిన గన్ని వీరాంజనేయులుకు అభినందనలు



**భీమడోలు,మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన పి రాజశేఖర్ విజయానికి కృషి చేసిన పట్టభద్రులకు,కూటమి నాయకులకు టిడిపి ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు భీమడోలులోని టిడిపి కార్యాలయంలో కూటమి పక్షాల నాయకులు విజయోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. రాజశేఖర్ విజయానికి కృషి చేసిన గన్ని వీరాంజనేయులును వారు ప్రత్యేకంగా అభినందించారు. స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉంగుటూరు నియోజకవర్గ పరిధిలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, తాజా ,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 7న చాటపర్రు పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఏలూరు,మేజర్ న్యూస్ :చాటపర్రు** సెక్షన్ పరిధిలో ఉన్న 11 కెవి చాటపర్రు టౌన్ ఫీడెర్ పరిధిలోగల చాటపర్రు, చంద్రబాబు నాయుడు కాలనీ,ఎస్ సి కాలనీ, బాబు ఖాన్ గూడెం, చాటపర్రు రోడ్డు ఏరియా లైన్లో గల చెట్లు కొమ్మలు తొలగించుటకు 7 శుక్రవారం ఉదయం 7 గం.ల నుండి మధ్యాహ్న 12.30 గం.ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కనుక వినియోగ దారు లు గమనించి సహకరించవలసినదిగా విద్యుత్ శాఖ అధికారి కోరారు.

## నేడు లాటరీ ద్వారా మద్యం షాపులు కేటాయింపు

**పాలకొల్లు,మేజర్ న్యూస్:** ఎన్నికల కోడ్ కారణంగా వాయిదా పడిన గీత కులాల మద్యం షాపుల లాటరీ ఈనెల 6.తేదీ గురువారం మధ్యాహ్నం 3 గంటలకి భీమవరం కలెక్టరేటు ప్రాంగణంలో జరుగుతుందని.ధరఖాస్తు చేసుకున్న వారు హాజరు కావాలని ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు.

# పంచాయతీలు ఈ నెలాఖరుకు నూరు శాతం పన్నులు వసూలు చేయాలి






**– ప్లాస్టిక్ నిషేధంపై పూర్తిగా నిలుపుదలకు చర్యలు తీసుకోవాలి**

**భీమవరం,మేజర్ న్యూస్ :** బుధవారం భీమవరం శ్రీ విష్ణు ఇంజనీరింగ్ కళాశాలలో డాక్టర్ బి వి రాజు ఆడిటోరియం జరిగిన జిల్లా పంచాయతీ కార్యదర్శుల సమీక్షా సమావేశమునకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పంచాయితీలోనూ మార్చి నెలాఖరు నాటికి నూరు శాతం పన్నులు వసూలు చేయాలని అన్నారు. పూర్తిగా ప్లాస్టిక్ నిషేదించచడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏప్రిల్ ఒకటి తేదీ నుండి రోడ్డు పక్కన ఎక్కడ చెత్త కుండి ఉండకూడదు, చెత్త కనిపించకూడదు అని గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలలో చైతన్యం తీసుకురావాలని అన్నారు. రోడ్ల పక్కన ఇబ్బడి ముబ్బడిగా చెత్తను పారవేసి మంటలు పెడుతున్నారని, ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరించాలని, తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి వర్మి కంపోస్ట్ చేయాలన్నారు. నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఉపాధి హామీ పనులు 40 శాతం నిధులు గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు ఉపయోగించవచ్చని చెప్పారు.

మన జిల్లాలో 24 వేలమంది పిల్లలు రికార్డు అయి ఉండి బడికి వెళ్లకుండా ఉన్నారని వీరిలో నాలుగువేల మందిని మాత్రమే గుర్తించడం జరిగిందని మిగతా వారిని గుర్తించి సంబంధిత అధికారులు దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం జిల్లాలోని నూరు శాతం పన్నులు వసూలు చేసిన గ్రామాలు కోమటితిప్ప,మొగల్తూరు, పాలకోడేరు, కొత్త నవరసపురం, మైప, వేంద్ర అగ్రహారం,చింతపర్రు, జగన్నాధపురం, మినీమించిలిపాడు, తూర్పు పాలెం, పి పోలవరం, అప్పన్న చెరువు, వద్దిపర్రు, తోకలపూడి, దరిసిపరు, అప్పారావుపేట, కృష్ణయ్య పాలెం, గ్రామాల కార్యదర్శులకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ బి.అరుణశ్రీ, డిఎల్పిఓలు భీమవరం బాలాజీ వెంకటరమణ, నరసాపురం ఐ. జ్యోతిర్మయి, జిల్లాలోని అందరూ ఈవో పిఆర్డిలు, పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దళితుల స్మశానానికి రక్షణ కల్పించాలి

**– 12న మహా ధర్నాను జయప్రదం చేయండి**




**ఏలూరు,మేజర్ న్యూస్ :** దళితవాడల్లో స్మశానాల ఆక్రమణపై సమగ్రమైన దర్యాప్తు జరపాలని, దళితులకు న్యాయం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రవి కోరారు బుధవారం అన్నే వెంకటేశ్వరరావు భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు ఎం.జీవరత్నం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు, దళితులు, గిరిజనుల స్థితిగతులు రోజురోజుకి దిగజారిపోతున్నాయని తెలిపారు. నిత్యవసరకుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే పేదల బ్రతుకులు మాత్రం అంద పాతాళంలోకి పోతున్నాయని ఎద్దేవా చేశారు. ఏలూరు జిల్లాలోనే దళితులు స్మశాన భూములను భూస్వాములు, దళారులు ఆక్రమంగా,దౌర్జన్యంగా ఆక్రమించుకొని దళితులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లాడుతూ పేదలభూములను భూస్వాములు కట్టబెట్టే విధంగా జిల్లాలో రెవెన్యూ శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దెందులూరు మండలం దోసపాడు,పోతునూరు, కొవ్వలి, పెదవేగి మండలంలో మందూరు, విజయరాయి, వేగివాడ, జంగారెడ్డిగూడెం మండలం ఏ పోలవరం, తాడువాయి పంగిడిగూడెం, టీ నర్సాపురం మండలం ఏపుకుంట చింతలపూడిలో అన్యాక్రాంతమైన అసైన్డ్, సీలింగ్ భూములు పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం మార్చి 12న విజయవాడలో ధర్నా చౌక్ వద్ద మహాధర్నా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వై నాగేంద్రరావు, తామా ముత్యాలమ్మ, ఎస్ మహంకాళి రావు, ఉడతా వెంకటేష్, మడకం సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి లక్ష్యం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషిచేస్తోందని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం వినతులందించేందుకు ప్రజలు క్యూ కట్టారు. నియోజకవర్గం నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేకి వినతులు అందజేశారు. వాటిని స్వయంగా పరిశీలించిన ఆయన సమస్యల పరిష్కారానికి అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో మాట్లాడి,వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే పలువురు నిరుద్యోగ యువత ఎమ్మెల్యేను కలిసి, ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరారు.

దీనికి స్పందించిన ఆయన. కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తోందని,, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అదేవిధంగా పలువురు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలుసుకుని, ఆహ్వానపత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చిరంజీవి, టీడీపీ నాయకులు మారం అను తదితరులు పాల్గొన్నారు.